ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిద్దిపేట



రాష్ట్రస్థాయి మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ మైగురు అకాడమీ నిర్వహించిన మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీవాణి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పదో తరగతి మొదటి బహుమతి ఆర్.ఐశ్వర్య, రెండో బహుమతి ఐశ్వర్య, 9వ తరగతి మొదటి కె.కావ్య, రెండవ బహుమతి జే.శివ నందిని, 8వ తరగతి మొదటి బహుమతి జి .విగ్నేష్ రెడ్డి, రెండో బహుమతి దీపక్, 7 వ తరగతి ఈ. దీక్షిత ,రెండో బహుమతి జి ఫణింద్ర నందన్, ఆరవ తరగతి మొదటి బహుమతి ఎస్. షేర్విల్, రెండో బహుమతి కె అభినవ్, ఐదవ తరగతి మొదటి ఎం సహస్ర, రెండో బహుమతి ఎస్. సిరిజలు నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో డంపింగ్ యార్డ్, ఎఫ్ ఎస్ టి పీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కాకుండా తమ పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరమన్నారు. అందరి భాగస్వామ్యంతోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. డంపింగ్ యార్డ్ పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. తడి పొడి చెత్త సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏఈ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌గా వల్లూర్‌క్రాంతి

ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శిగా శరత్ బదిలీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో జిల్లా నూతన కలెక్టర్‌గా వల్లూర్ క్రాంతి నియామకమయ్యారు. 2022 జూన్ 18న జిల్లా కలెక్టర్‌గా శరత్ బాధ్యతలు స్వీకరించారు. ఏడాదిన్నర పాటు ఆయన జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు పాదర్శకంగా నిర్వహించడంలో ఆయన క్రియాశీలకంగా పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని పలు ఐఎఎస్ అధికారుల్ని బదిలీ చేసింది. అందులో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వల్లూర్ క్రాంతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నియమించారు. ఇక్కడ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన శరత్‌ను రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆలయ భూములను పరిరక్షించండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్ చెరు నియోజకవర్గంలోని ఆలయ భూములను పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి కోరారు. దేవాదాయ శాఖామాత్యులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖను బుధవారం ఆయన సచివాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని ఆలయ భూములు రక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న ఆలయాల భూములు, స్థలాలు, దేవాలయ ఆస్తులను కాపాడాలన్నారు. గతంలో కబ్జాలకు గురైన స్థలాలు భూములను రక్షించి కబ్జాదారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

విత్తన డీలర్లకు అవగాహన

నవతెలంగాణ జగదేవపూర్



ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వ్యాపారం నిర్వహించే డీలర్లు చట్టాలకు విరుద్ధంగా వ్యాపారిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలోని ఎరువుల, విత్తన, పురుగు మందుల డీలర్లకు బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ ట్రేడర్స్‌లో మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఈపాస్ యంత్రం ద్వారానే ఎరువులను అమ్మాలన్నారు. లైసెన్స్‌ను దుకాణంలో కనిపించేట్టు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలన్నారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువగా అమ్మరాదన్నారు. అలా అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు అమ్మినప్పుడు విధిగా బిల్లులను ఇవ్వాలన్నారు. ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేట్లు చూడాలన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో డీలర్లు నాగరాజు, శేఖర్, విజయ కుమార్, శివకుమార్, మహిపాల్, ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-ములుగు



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గతంలో కూడా తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇవ్వడంతో పాటు అర్హులకు భూములిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా పయనిస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తమల శ్రీనివాస్ మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎర్ల పోచయ్య రాజ్ కుమార్ జీడి కంటి స్వామి గంట పరమేష్ పచ్చిమడ్ల కృష్ణ దాచారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోర్ ఇంజినీరింగ్‌కు మంచి భవిష్యత్

నవతెలంగాణ-పటాన్‌చెరు



సంప్రదాయం కంప్యూటర్ సైన్స్ ఉద్యోగాలపై కృత్రిమ మేథ ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సిరోస్పేస్ వంటి కోర్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌లకు ప్రాధాన్యత పెరుగుతోందని గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ అన్నారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 'టన్నెలింగ్'పై బుధవారం నిర్వహించిన ఒక రోజు కార్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీభరత్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాట్లాడు తు కృత్రిమ మేథ వల్ల కంప్యూటర్ సైన్స్ ఉద్యోగాలపై క్రమంగా ప్రభావం పడుతోందన్నారు. అదే సమయంలో మనదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఏడున్నర లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందని చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లకు ఇదో మంచి అవకాశమని, వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ బ్రాంచ్ లలో మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు.టన్నెలింగ్, భూగర్భంలో నిర్మాణాలు దేపట్టడంపై లోతైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిశ్రమకు చెందిన సలుపురు ప్రముఖులు పాల్గొన్నారు.జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) భవిష్యత్తు ప్రణాళికలు, ప్రస్తుతం నవరత్న హెూదా మహారత్నగా మారబోతున్న విషయాన్ని ఆ సంస్థ జనరల్ మేనేజర్ (పరిశోధన, అభివృద్ధి) ఎస్.కె.చౌరిసియా చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, 2040 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారబోతోందని ఆశాభావం వెలిబుచ్చారు.నవంబర్ నెలలో ఉత్తరాఖండ్ లోని సిల్క్యారా టన్నెల్ ప్రమాదం, అందులో చిక్కుకున్న వారిని కాపాడడానికి చేసిన ప్రయత్నాలు, ఉపయోగించిన ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాల గురించి ఆత్మీయ అతిథిగా పాల్గొన్న స్క్రైడ్డాన్ ఇన్ఫ్రా అండ్ మైన్నింగ్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి సిరియాక్ జోసెఫ్ వివరించారు. ఆ సమయంలో ఎదురైన సవాళ్లు, సమష్టిగా తాము వాటిని అధిగమించిన తీరును తెలిపారు. రోజురోజుకు మారుతున్న సాంకేతికతపై పట్టు సాధించి, తనును తాము ముందజంలో ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.సోరంగాలు, భూగర్భ ప్రదేశాలకు సంబంధించిన జియోటెక్నికల్ సరిశోధనలపై విలువైన అంతర్దృష్టులను హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సలహాదారు ప్రొఫెసర్ డి.సి.రెడ్డి అందించారు, సిల్క్యారా టన్నెల్ లో చిక్కుకున్న వారిని రక్షించే కార్యక్రమంలో సిరియాక్ జోసెఫ్ పాత్రను గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇతర అతిథులను కూడా పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్, చేపూరి స్వాగతోపన్యాసం చేయగా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

గృహలక్ష్మి రద్దు

- జీవో జారీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- గత ప్రభుత్వం జారీ చేసిన పత్రాలు రద్దు
- ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం
- పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం
- ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం
- ప్రజా పాలనలో పెద్ద ఎత్తున దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటురనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు చక చకా నిర్ణయాలు తీసుకుంటున్న పరిస్థితి ఉంది. అందులో భాగంగానే గత ప్రభుత్వ అమలు చేయాలనుకున్న పథకాల ఆనవాళ్లు లేకుండా జాగ్రతలు తీసుకుంటూ ఆరు గ్యారంటీలను సుస్థిర పరిచేలా చూస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల అమలు కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున గ్రామ, వార్డు సభల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ఇళ్ల సమస్యకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వస్తున్నాయి. అందుకే గత ప్రభత్వం అమలు చేసిన గృహ లక్ష్మి పథకాన్ని రద్దు చేసి కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తుంది. అందులో భాగంగా గృహ లక్ష్మి పథకాన్ని రద్దు చేసి సీఎం రేవంత్‌రెడ్డి జీవో జారీ చేశారు. దీంతో ఎన్నికల ముందు ప్రారంభించిన గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారుకు ఆ పథకం వర్తించకుండా పోతది. అంతే కాదు అప్పట్లో ఇచ్చిన మంజూరీ పత్రాలు సైతం రద్దు అవుతాయి. వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల్ని గుర్తించాలని ప్రభుత్వం బావిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

గృహలక్ష్మి పథకం రద్దు

సీఎం రేవంత్‌రెడ్డి గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకానికి 2023 మార్చి నెలలో శ్రీకారం చుట్టింది. ఇంటి స్థలం ఉన్న పేద, మధ్య తరగతి ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించాలని పథకాన్ని రూపొందించారు. అప్పటికే డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేశారు. ఆ ఇళ్లను ఒకే చోట నిర్మించడంతో చాలా మంది అక్కడికి పోవడానికి ఆసక్తి చూపలేదు. పైగా స్వంత స్థలం, ఊరూ వాడా వదిలిపోవడానికి ఇష్టపడని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రభుత్వం ఇంటి స్థలాలున్న వాళ్ల కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.. ప్రతి లబ్ధిదారునికి రూ.3 లక్షల చొప్పున మూడు దశల్లో చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగాగా పెట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాలున్నాయి. ఇక్కడ 15 వేల ఇళ్లు నిర్మించాలని దరఖాస్తుల్ని స్వీకరించారు. మెదక్ జిల్లాలో రెండు నియోజకవర్గాలకు గాను ఆరు వేల ఇళ్లు, సిద్దిపేట జిల్లాల్లోని నాలుగు నియోజకవర్గాలకు గాను 12 వేల ఇళ్లను మంజూరు చేయాలకున్నారు. తొలి దశలో ఇళ్లను మంజూరు చేశారు. గుర్తించిన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు కూడా జారీ చేశారు. కొందరు ఇంటి నిర్మాణం కోసం పనులు కూడా మొదలు పెట్టారు. అయితే ఎన్నికలు సమీపించడంతో తొలి దశలో గృహలక్ష్మి కింద లబ్ధిదారుల్ని గుర్తించే క్రమంలో స్థానికంగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గుర్తించిన వాళ్లకే మంజూరీ ఇప్పించారు. దీంతో పార్టీ కార్యక్రమాలకే ఇళ్ల మంజూరు చేసుకున్నారంటూ అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. ఇంతలో ఎన్నికలు సమీపించడంతో గృహలక్ష్మి ఇళ్ల నిర్మాణం ముందుకు సాగలేదు. ప్రభుత్వం మారడంతో పాత పథకం రద్దు కావడంతో అప్పట్లో గుర్తించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు లాభం లేకుండా పోయింది. అందులో అర్హులైన పేదలుంటే వాళ్లకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేసే అవకాశాలన్నాయంటున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం

అభయహస్తం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కింద ఆర్థిక సహాయం అందించే అవకాశముంది. ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం కింద గ్రామ, వార్డు సభల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు కింద దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామాల, మున్సిపాలిటీల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి కూడా ఆ దరఖాస్తు ఫారంలో ఉన్నందున అర్జీలు పెట్టుకుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇంటి నిర్మాణం కోసం అయ్యే ఖర్చులో రూ.5 లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. లబ్ధిదారుల ఎంపిక కోసం మార్గదర్శకాలెలా ఉంటాయనేది ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. కానీ..! ప్రజల నుంచి మాత్రం దరఖాస్తులు స్వీకరిస్తుంది. ప్రజా పాలనలో వస్తున్న దరఖాస్తుల్ని తీసుకున్న తర్వాత వాటిని ఆన్‌లైన్ చేస్తారు. అందులో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులెన్ని వాటిల్లో ఎవరెవరున్నారనే ఒక అంచనాకు వచ్చాక ఎంత మందికి ఇళ్ల నిర్మాణం కింద సాయం చేయగలమనేది ప్రభుత్వం ప్రకటించనుంది. గత ప్రభుత్వం గృహలక్ష్మి కింద నియోజవకర్గానికి 3 వేల ఇళ్లు కట్టిస్తామని చెప్పింది. కావున కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ మేరకు నియోజకవర్గానికి నాలుగైదు వేల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాల్లో పది పాత అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు హుస్నాబాద్‌లో కొంత, చేర్యాలలో కొంత ప్రాంతం కూడా సిద్దిపేట జిల్లాల్లోనే ఉన్నాయి. అంటే 11 నియోజకవర్గాల లెక్కన ఇళ్లు మంజూరు చేయాల్సి ఉంటది. కనీసం 50 వేల ఇళ్ల వరకు మంజూరు చేయవచ్చంటున్నారు.

ఉద్యమకారులకు ఇంటి స్థలం

ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన మాదిరి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తెలంగాణ ఉద్యమ కారులకు కూడా ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కూడా అంద చేయనున్నారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక కాలం పెట్టారు. అందులో కేవలం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైనవాళ్లు, జైళ్లకు వెళ్లిన వాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశముంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుమారు 14 సంవత్సరాల పాటు పోరాటం జరిగింది. అందకు ముందు కూడా స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు, పోరాటాలు, ఆందోళనలు కొనసాగాయి. వీటిల్లో పాల్గొనడమే కాకుండా కేసులు నమోదైన వాళ్లు, జైళ్లకు వెళ్లిన వాళ్లు, శిక్షలు పడ్డవాళ్లుంటే వాళ్లకు ప్రభుత్వం 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వనుంది. స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉవ్వెత్తున కదిలింది. ముఖ్యంగా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, మెదక్, నర్సాపూర్, హుస్నాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, పటాన్‌చెరు, నారాయణఖేడ్ ప్రాంతాల్లో ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. ఆ పోరాటంలో



వేలాది మంది పాల్గొన్నార. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరిలో చాలా వరకు అరెస్టులు, లాఠీ దెబ్బలు తిన్నవాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. చాలా తక్కువ మందిపైనే కేసులు నమోదయ్యాయని ఉద్యమకారులు బీరయ్య యాదవ్ లాంటి సీనియర్లు పేర్కొంటున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లపై స్పష్టత కరువు

డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఏం చేస్తారనే స్పష్టత రావట్లేదనే చెప్పాలి. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో అనేక దశల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. చాలా చోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తవ్వగా వాటిని లబ్ధిదారులకు కేటాయించారు. ఇంకొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయినా లబ్ధిదారుల్ని గుర్తించి కేటాయించలేదు. చాలా చోట్ల నిర్మాణాలు అసంతృప్తిగానే మిగిలిపోయాయి. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో సుమారు 10 వేల మంది వరకు ఇళ్లను కేటాయించే విధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిస్థితి ఉంది. వీటిని ఏం చేస్తారనేది చూడాలి. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులిస్తారా వాటిని వదిలేస్తారా అనేది చూడాలి. ఎందకంటే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన రాజీవ్ గృహకల్ప పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. సంగారెడ్డి పట్టణంలో సుమారు కోట్ల విలువ చేసే పెండింగ్ నిర్మాణాలు ఉన్నాయి. రాజీవ్ గృహ కల్ప, డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలో పది వేల మంది వరకు కొద్దిపాటి ఖర్చుతోనే సొంత ఇంటిని ఇచ్చే అవకాశాలున్నాయి.

అర్హులైన పేదలకు ఇళ్లివ్వాలి

ఇళ్లులేని అర్హులలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలి. గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరిట ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో చాలా మంది అర్హులున్నందున వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపిక చేయాలి. అదే విధంగా ప్రజా పాలన కింద దరఖాస్తు చేసుకుంటున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. ప్రజా పాలన దరఖాస్తుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి తప్ప ఇళ్ల స్థలాల మంజూరు కోసం దరఖాస్తు పెట్టుకునే అవకాశంలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇళ్ల స్థలాల్లేని పేదలు లక్షల్లో ఉన్నందున వాళ్లందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి. గత ప్రభుత్వాలు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను పోజీషన్ చూపి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలివ్వాలి. స్థలాలు మంజూరు కాని వాళ్లకు కొత్తగా పట్టాలివ్వాలి.

– గొల్లపల్లి జయరాజు,
సీపీఎం జిల్లా కార్యదర్శి

ఆరు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేయిస్తాం

- -ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



పలు కారణాలతో దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా నిలిచిపోయిన మల్లన్న సాగర్ కెనాల్ నిర్మాణం పనులను వచ్చే ఆరు నెలల్లోగా పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ నెల 6న సిద్దిపేట కలెక్టరేట్‌లో జరిగే సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడి ప్యాకేజీ, ఇతర పరిహారాలను ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పోతారం, గంభీర్ పూర్,అచ్చుమాయిపల్లి గ్రామాల గుండా 15 కిలోమీటర్ల మేర కొనసాగుతున్న మల్లన్న సాగర్ 4 ఎల్ టీ కాలువ నిర్మాణ పనుల్ని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. కాలువ నిర్మాణ పనుల్ని త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్,అధికారులను ఆదేశించారు. త్వరలోనే ప్రతి గ్రామానికి,ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా కృషి చేస్తానన్నారు.

రోడ్డు వెడల్పు పనుల పరిశీలన

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 వ వార్డు అంబేద్కర్ విగ్రహ కూడలి నుండి 13,1 వ వార్డుల్లో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లను కోల్పోతున్న వారితో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.వారి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఆ తర్వాత కేసీఆర్ స్కూల్ ను పరిశీలించారు.భవనంలో మిగిలి ఉన్న తరగతి గదుల్ని సద్వినియోగం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం జమీర్ మొహీనుద్దిన్ ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. సర్పంచ్లు గడీల జనార్ధన్ రెడ్డి,కరికె భాస్కర్,సోమారపు స్వప్న స్వామి, ఎంపీటీసీ ఎల్.రామ్ రెడ్డి,బీఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అధ్యాపక బృందం శివకుమార్, కౌన్సిలర్ ఆస యాదగిరి,కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి ,కొత్త కిషన్ రెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జోరుగా మట్టి అక్రమ రవాణా

వర్గల్ మండలంలో రోజు రోజుకు రెచ్చిపోతున్న మట్టి మాఫియా
అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ మండలంలో రోజు రోజుకు మట్టి మాఫియా చెలరేగి పోతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో యథేచ్ఛగా మట్టిని తవ్వుతూ డబ్బులు సంపాదిస్తున్నారు. గతంలో సీతారాంపల్లి, వర్గల్ శివార్లలో ఎక్కువగా మట్టి అక్రమ రవాణా చేస్తూ వాల్టా చట్టానికి తూట్లు కొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. అక్రమాలకు పాల్పడిన వారిపై ఏదో నామమాత్రపు చర్యలు తీసుకున్నారు. మళ్లీ అదేతరహాలో మట్టి తవ్వకాలను మరోసారి మొదలుపెట్టారు. ప్రస్తుతం మండలంలోని మైలారం గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం తరువాత వచ్చే గుంటిపల్లికి వెళ్లే దారి మధ్యలో వారం రోజులుగా అక్రమంగా మట్టిని తవ్వి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో లోతైన గుంతలు తవ్వి నాణ్యమైన మొరం మట్టిని తీసి అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. నాణ్యమైన మొరం మట్టికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. భవన నిర్మాణంలో బెస్మేట్ లో ఎక్కువగా మొరం వాడతారు. పట్టణ ప్రాంతంలో నాణ్యమైన మొరం మట్టికి మంచి గిరాకీ ఉంది. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాల్లో మట్టిని మాయం చేస్తున్నారు. అడిగేవారు ఎవ్వరు లేరని భావించి విచ్చలవిడిగా దందా నడిపిస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో గత వారం రోజులుగా జేసీబీ సహాయంతో ఎక్కువ మొత్తంలో భారీ వాహనాలతో మట్టిని తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మైలారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ అక్రమ దందాకు పాల్పడుతున్నారని తెలిసింది. ఈ వ్యక్తుల వెనుక బలమైన రాజకీయ శక్తి ఉన్నదా? అని ప్రజల్లో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి రవానా చేస్తున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవడంలేదు.

అధికారుల మాట సైతం లెక్కచేయడం లేదు

మట్టి అక్రమవాణాను గుర్తించిన రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మైలారం శివారులోని సర్వే నెంబర్ 422లో పెద్ద ఎత్తున మట్టిని తవ్వి టిప్పర్ వంటి భారీ వాహనాల్లో హైదరాబాద్, మేడ్చల్, ఇతర పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయాల్లో మట్టిని తరలించడంతో ఎవ్వరు పట్టించుకోరనే ధీమాతో రోజు యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములపై నిఘా లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు, మట్టి తవ్వకాలు తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని విద్యావేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం



మైలారం గ్రామ శివారులో మట్టి తవ్వకాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఎవ్వరు అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

– హరికిరణ్, తహసీల్దార్

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాలప్రాంత ద్రోహి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల ప్రాంత ద్రోహిగా మారిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తన పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. ప్రతాప్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుండి నేటి వరకు చేర్యాల ప్రాంత సమస్యలు పట్టించు కోకుండా అన్యాయాలు, అక్రమాలకు తెగబడు తున్నారని విమర్శించారు. చేర్యాల రెవెన్యూ పట్టణ పరిధిలోని 984 సర్వేనెంబర్ లో దేవాదుల కెనాల్ కాలువ నిర్మాణం కోసం ప్రతాప్‌రెడ్డి 12.25 గుంటల భూమికి దేవాదుల అధికారులు, ఐబి శాఖ డబ్బులు చెల్లించినా తన పలుకుబడిని ఉపయోగించి ఆ భూమిని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు వేసుకొని ఇల్లు నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. చేర్యాల పెద్దచెరువు స్థలం విషయ ంలో కబ్జాకోరు మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తుల్జా భవానీరెడ్డి, జితేందర్‌రెడ్డి, మారుతి ప్రసాద్‌లతో ఎన్నికలకు ముందు ఒప్పందం కుదుర్చుకొని చేర్యాల ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెంది ప్రజలపై అసహనం వ్యక్తం చేస్తూ నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారని, తప్పుడు కూతలను ఖండించాల్సిన అవసరం ఉందని ప్రజలను కోరారు. పది సంవత్సరాలు చేర్యాల ప్రాంత ప్రజలను, ఈ ప్రాంతాన్ని వదిలేసి వ్యాపారం చేసుకుంటూ చేర్యాల, జనగామ ప్రాంతాన్ని పట్టించు కోలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు వచ్చి ఇతర పార్టీల నాయకులను కొనుగోలు చేసి తప్పుడు పద్ధతిలో గెలవాలని ప్రయత్నిస్తే ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నియోజకవర్గంలో అనైతిక కార్యక్రమా లను ప్రోత్సహిస్తున్న ప్రతాప్‌రెడ్డి పద్ధతులు మార్చుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ హెచ్చరిస్తుందన్నారు. చివరికి తన జన్మదినాన్ని కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే విధంగా జరుపుకునే తీరు విడ్డూరంగా ఉందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు మండలాల కార్యదర్శులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, నాయకులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్, మల్కని ఎల్లయ్య, అముదాల రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో పోరాటాలు

నవ తెలంగాణ కొమురవెల్లి

సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు అయినాపూర్ లో నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఐద్వా మహిళా సంఘం మండల నాయకులు వుల్లంపల్లి నరసవ్వ, వార్డు మెంబర్ తేలు నవనీత, కనకయ్య, మంజుల, లక్ష్మి అంజలి, రజిత, అనసూయ పాల్గొన్నారు

నవతెలంగాణ-కోహెడ





మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు మంద మల్లేశం, సామాజికవేత్త వేల్పుల శంకర్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు తేలు యాదగిరి, బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు ఖమ్మం వెంకన్న, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి, వార్డ్ మెంబర్ వేల్పుల వెంకటస్వామి, బీసీ సంక్షేమశాఖ సంఘాల రాష్ట్ర నాయకులు గోవిందు సురేష్, చేరాల మనోహర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల రాంచంద్రం, పిట్టల శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, రాకేష్, పొన్నాల లక్ష్మణ్, పోతిరెడ్డి సదానందం, గూళ్ల శ్యాంసుందర్, సుధాకర్, మంకాళి వెంకటి, తాడెం బాలయ్య పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జహీరాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ వారి నూతన క్యాలెండర్‌ను స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. విశ్రాంతి ఉద్యోగులు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయమన్నారు. పెండింగ్లో ఉన్న సౌకర్యాలన్నిటిని కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్దన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు, కోశాధికారి రమేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజు, నారాయణ రెడ్డి, మల్లేశం, మహబూబ్ గౌరి, శమెల్ రిటైర్డ్ ఎస్సు, చంద్రశేఖర్, షరీఫ్, ఆజీం, నర్సింగ్ రావు, తాజ్ ద్దిన్, మారుతి, విజయలక్ష్మి, మోజస్, బాగారెడ్డి, ఇబ్రహీం,రాచయ్య, ఖాద్రీ, మండల కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన జోగిపేట జూనియర్ కళాశాల అధ్యాపకులు

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను మంగళవారం జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రజిత ఆధ్వర్యంలో అధ్యాపక బృందంతో కలిశారు. సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తానని సూచించినట్టు తెలిపారు.

హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన బిక్షపతి

నవతెలంగాణ-జోగిపేట



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసి.. శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆర్డీవో రవీందర్ రెడ్డి సూచించారు. మండలంలోని గంగారం, హరిదాసుపూర్, తమిళబాయ్‌తాండా, శివన్నగూడెం గ్రామాల్లో బుధవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. అర్జీలకు సంబంధించిన నమోదు రిజిస్టర్లు పరిశీలించారు. దరఖాస్తుల నమోదు పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలన దరఖాస్తులకు ఆధార్ అప్డేట్, జీకేవైసీ అవసరం లేదని నెంబర్ ఉంటే సరిపోతుందన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్తార్, ఎంపీడీవో మధులత, తహసీల్దార్ అనిత, ఎంపీఓ శ్రీనివాస్, వీరప్ప, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, పంచాయతీ సెక్రెటరీ మంజుల, గ్రామ వైద్యాధికారి, ఏఎన్ఎం సరళ, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ @ 180..

- ట్యాంకర్ల సమ్మె పేరుతో బంక్‌లు మూసేస్తారని పుకార్లు
- క్యూ కట్టిన జనాలు.. పలుచోట్ల నో స్టాక్ బోర్డులు
- బుధవారం ఉదయం అదే తాకిడి.. పలుచోట్ల రేట్లు పెంచి అమ్మకం

నవతెలంగాణ-వట్‌పల్లి

పెట్రోల్ ట్యాంకర్ల యజమాన్యాలు నిరవధిక సమ్మెకి వెళ్తున్నారని.. రేపటి నుంచి బంకుల్లో పెట్రోల్, డీజిల్ దొరకదని మంగళవారం విపరీతంగా పుకార్లు వచ్చాయి. దాంతో పెట్రోల్ బంకుల్లో జనం క్యూ కట్టారు. సమ్మె లేదని ట్యాంకర్ల యాజమాన్యం ప్రకటించినప్పటికీ.. జనాలు మాత్రం పెట్రోల్ బంకులకు దారి కట్టారు. దాంతో మంగళవారం మధ్యాహ్నం నుంచే పెట్రోల్ బంకుల ఎదుట నో స్టాక్ బోర్డులు వెలిశాయి. అయితే బుధవారం కూడా చాలా చోట్ల ఇలాంటి బోర్డులే ఉండగా.. కొన్ని బంకుల్లో మాత్రం ధరలు పెంచి విక్రయించారు. లీటరు డీజిల్‌కు రూ.150, పెట్రోల్‌కు రూ.180 వరకు పెంచి అమ్మకాలు చేపట్టారు. అటు పెట్రోలు దొరకదని భయం.. మరోపక్క పెరిగిన రేట్లను చూసి వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. కొందరి తమ పనులన్నింటినీ వాయిదా వేసుకున్నారు.



17వ వార్డులో దరఖాస్తు ఫారాల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

మున్సిపాల్టీలోని 17వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తు ఫారాలను వార్డు ప్రజలకు పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఫారాలు అందించినట్టు చెప్పారు. ఆరు గ్యారెంటీ పథకాలను వార్డులో ఉన్న ప్రజలకు వివరిస్తూ దరఖాస్తుల ను ప్రతి గడపగడపకు అందిస్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పథకాల రూపకల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రియతమ నేత వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇంచార్జ్ ప్రసాద్, ఆర్పి అనిత, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మంజూర్ హుస్సేన్, అబ్బాస్ అలీ, అడ్డు, రాధాకృష్ణ, జంగిలి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మునిసపల్ పరిధిలోని 15వ వార్డులో లక్ష్మీబాయి ఆధ్వర్యంలో హారాలు పంపిణీ చేశారు. 14వ వార్డులో అవార్డు కౌన్సిలర్ దుర్గేష్ ఆధ్వర్యంలో ఫారాలు పంపిణీ చేశారు.

13వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ రంగ సురేష్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఈఈ వీర ప్రతాప్, డిప్యూటీ ఈఈ కృష్ణ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, కాలనీవాసులు యాదగిరి, మనీ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధారెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన మునిపల్లి మండలం బుదేరా జూనియర్ కళాశాలకు చెందిన ముద్ద సిద్ధారెడ్డిని కళాశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. కళాశాలల బలోపేతంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, అధ్యాపకులు అబ్బయ్య మారుతీ, ఉదయ్ ప్రసాద్, సుధాకర్, రమేష్, సంజయ్, రవి, కవిత, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు అందజేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని మర్రిముస్తాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు.. తమ వంతుగా పాఠశాలకు డెస్క్ బెంచీలు వితరణ చేశారు. తాము చదువు కున్న పాఠశాలకు మంచి చేయాలనే ఆలోచనతో.. రూ.50 వేల విలువగల 15 బెంచీలను బుధవారం పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిషన్, వి.విజయ, టి.బాలకిషన్, టి. అమరేందర్‌రెడ్డి, ఎం.పర్శరాంరెడ్డి, 1999-2000 బ్యాచ్ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్

సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

జహీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు.. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేధించబడిన కాలంలో.. విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి.. నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఝరాసంఘం జెడ్పీటీసీ వినీల నరేష్, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ పటేల్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పా,యువ నాయకులు మిథున్ రాజ్, ఎంపీటీసీ షకీల్, గణేష్, చంద్రయ్య లక్ష్మీకాంత్, శ్రీనివాస్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళల్లో అక్షరాభ్యాసంలో పెంచేందుకు ఎంతో కృషి చేశారని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి.కుమారస్వామి అన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జరిగిన సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డి.కుమారస్వామి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ శ్రీనివాసరెడ్డి, సుమలత, ప్రవీణ్ కుమార్, మురళి, నరేష్‌కుమార్ రాజు, అధ్యాపకులు సునీల్, లింగస్వామి పెంటారెడ్డి, అనూష, సుధాకర్, సుధీర్ సునంద, నాగరాజు, అమర్, భాస్కర్, ప్రత్యూష, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డిలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఉన్న సావిత్రిబాయి విగ్రహనికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. మహిళల పట్ల వివక్షత రూపుమాపబడాలంటే విద్యనే పదునైనన ఆయుధమని భావించి.. ఈ దేశంలో మొట్ట మొదటిసారిగా మహిళలకు విద్యను అందించడానికి శ్రీకారం చుట్టిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో సామాజిక సమస్యలపై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బాలరాజ్, నవతెలంగాణ ఉమ్మడి జిల్లా ప్రతినిధి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ వద్ద గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు మాట్లాడుతూ.. భారతీయ సంఘ సంస్కర్త, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, బ్రాహ్మణిజానికి, మనస్మృతికి, వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన, దళిత వర్గాల మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్టమొదటి భారతీయ మహిళ యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం ఉద్యమించాలన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో శ్రవణ్, ప్రేమ్ కుమార్, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ కేవీపీఎస్ కార్యాలయం ఎదుట సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పులే అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. చిరంజీవి,కేవీపీఎస్ నాయకులు రమేష్, కిరణ్, బీరప్ప, గౌతం,రాజు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : మండలంలోని గుండ్లమాచ్నూర్ గ్రామంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. అక్షరాలు తెలియని కుటుంబంలో పుట్టి.. మహాత్మ జ్యోతిరావు పూలేదగ్గర విద్యను అభ్యసించి మహిళల కోసం పాఠశాలను ప్రారంభించిన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. నేటి మహిళలు ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు కృష్ణా, శివయ్య, సాయి, నరేష్, మహిళలు దేవమ్మ, నిర్మల, శోభ, ప్రవళిక, చంద్రకళ,అక్షిత తదితరులు పాల్గొన్నారు.

















జోగిపేట : జోగిపేట పట్టణంలోని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ డిబి. నాగభూషణం మాట్లాడు తూ.. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్త, దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీబాయిని కదిలించాయని.. ఈ నేపథ్యంలో తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి నిమ్న కులాల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, ఏ. శంకరయ్య దుర్గేష్, ఎర్ర సాయిలు, లక్ష్మణ్, సత్యం, గోపాల్ సార్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలోని ఎస్సీ హాస్టల్ దగ్గర గల సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. దళిత వర్గాల మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్టమొదటి భారతీయ మహిళ యోధురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి శేకమ్మ , ఎస్ఎఫ్ఐ నాయకులు రజిత కల్పన, అర్చన, అఖిల, శ్రీజ, అనుష, నవనీత పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా అభివృద్ధికి, జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలపడానికి అధికార యంత్రాంగం అందరూ సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. జిల్లా అధికారులు బుధవారం కలెక్టర్ శరత్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం అంకితభావంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు. నూతన సంవత్సరం అన్ని విధాల శుభాలు చేకూర్చాలని, అందరూ మరింత నూతనోత్సాహంతో పని చేయాలన్నారు. అనంతరం జిల్లా అధికారు లందరూ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికా రులు సురేష్ మోహన్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, మోహన్‌రెడ్డి, సంధ్యారాణి, ఫిరంగి, సతీష్ కుమార్, బలరాం, తుమ్మ ప్రసాద్, నరసింహారావు, వసంత కుమారి, గీత, విజయలక్ష్మి సుగుణ భాయ్, డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



2024 మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సంగారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. విద్యాశాఖ తయారుచేసిన పదో తరగతి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక బుక్‌లెట్‌ను బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు, అదేవిధంగా వంద శాతం ఫలితాలు సాధించడానికి జిల్లా విద్యాశాఖ తయారుచేసిన పదవ తరగతి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక బుక్లెట్ ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, పాఠశాలల దత్త అధికారులు ఈ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఆచరిస్తూ, మార్చి 2024లో జరిగే పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, డీసీఈబీ అధికారి లింబాజీ, జిల్లా అధికారులు, డిఆర్ఓ నగేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వద్దకే పాలన : వైద్యారోగ్య మంత్రి

నవతెలంగాణ-రాయికోడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా పాలకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకే వస్తున్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆరు గ్యారంటీలను వర్తింపచేస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ వారి వారి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, మాజీ జెడ్పీటీసీ అంజయ్య, ఎంపీపీ మమతా అశోక్, సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏసయ్య, నాయకులు సతీష్ కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండల కేంద్రంలో 50 పడకల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో ఆందోల్ ఆర్డీఓ పాండు.. డిప్యూటీ తహసీల్దార్‌తో కలిసి సర్వే నెంబర్ 10లో గల ప్రభుత్వ స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారి పక్కన నిర్మిస్తే.. పరిసర గ్రామాల ప్రాంత ప్రజలకు ప్రయాణాన్ని సాగించేందుకు అనుకూలంగా ఉండే విధంగా స్థల సేకరణ చేపట్టనున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఇప్పటికే పరిశీలించిన ప్రాంతాలను ఉన్నతాధికారుల దృష్టికి పంపినట్టు తెలిపారు. ఉన్నతాధికారులు ఏ స్థలాన్ని అయితే గుర్తించి ఎంపిక చేస్తారో దాంట్లోనే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు. ఆయన వెంట ఉమ్మడి రేగోడు మండలం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు పత్రి విట్టల్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కుతుబ్, గోపాల్ రెడ్డి, సర్వేయరు తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులో రేషన్ కార్డు ఆప్షన్ చేర్చాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల్లో రేషన్ కార్డు, ఇంటి స్థలం కోసం, యువ వికాసం ఆప్షన్‌ను చేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నారాయణఖేడ్ ఆర్డీవో వెంకటేశంకు సీపీఐ(ఎం) నాయకులతో కలిసి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడు తూ.. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రజల దరికీ 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చే విధంగా దరఖాస్తుల్లో ఆప్షన్ లేదని.. తక్షణమే ఇంటి స్థలం కోసం ఓ కాలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పెన్షన్ కోసం ఎవరు నమోదు చేసుకోవాలో వయస్సు నిర్దిష్టంగా తెలపలే దన్నారు. రైతు భరోసాపై మరింత క్లారిటీ ఇచ్చి యువ వికాసం ఆప్షన్‌ను కూడా చేర్చాలన్నారు. కొన్నిచోట్ల సరిపడా దరఖాస్తు ఫారాలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారని.. ప్రజలెవరూ ఆందోళన చెందకుండా ఉండేం దుకు ప్రభుత్వమే సరిపడ దరఖాస్తు ఫారాలు అందజేయాల న్నా రు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అరుణ్, రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, ఖేడ్ డివిజన్ నాయకులు పవన్, అంబేద్కర్ సంఘం నాయకులు రాజుకుమార్, కేవీపీఎస్ నాయకులు సంతోష్ తది తరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన'లో మున్సిపల్ చైర్మెన్..

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 11, 12, 13 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు మంజుల ప్రమోద్ రెడ్డి, లావణ్య శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి, దాస్ యాదవ్, పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, కొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

నవతెలంగాణ-జోగిపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని జోగిపేట మున్సిపల్ 12వార్డు కౌన్సిలర్ కొరబోయిన నాగరాజు అన్నారు. వార్డు పరిధిలోని సయ్య నరోత్తం ఇంటి ఆవరణలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ తిరుపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో జోగిపేట మున్సిపల్ అభివృద్ధి పరుగులు తీయడం ఖాయమన్నారు. ప్రజల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జనవరి 6 వరకు ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులు అధికారులకు అందించాలని సూచించారు. వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా అవార్డుల కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, హరికృష్ణ గౌడ్, చందర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, రాజు, మధు, మున్సిపల్ అధికారులు వినయ్, గోపాల్, బిక్షపతి, కాలనీ వాసులు దశరథ్, దుర్గేష్, శ్రీను, మల్లేష్, యా దగిరి, పాపయ్య, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-రాయికోడ్

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ మాన్విచంద్ తెలిపారు. 2023- 24 సంవత్సరంలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. విద్యార్థులు మీసేవ సెంటర్లలో ఈనెల 06 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన క్యాలెండర్‌ను శివంపేట మండల పరిధిలోని దొంతి పాఠశాలలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చావా రవి మాట్లాడుతూ ప్రభుత్వం సీసీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి ప్రమోషన్లు , బదిలీలు చేపట్టాలన్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసరావు, జాన్ పాషా, చంద్రశేఖర్, తిరుపతిరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూమి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ఇరిగేషన్ ఎస్ఇకి ఫిర్యాదు చేసిన శమ్నాపూర్ గ్రామస్తులు



నవతెలంగాణ-మెదక్

కుంటలు, చెరువు శిఖం భూమిని ఆక్రమించిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ ఎస్ఇ కార్యాలయంలో హావెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మలిశెట్టి రవి మాట్లాడుతూ..మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం శమ్నాపూర్, బ్యాతోల్ గ్రామాల శివారులో ఉన్న రౌతుకుంట, ఇడియోన్ కుంట, సనసద్రం కుంట, శమ్నాపూర్ దేవుని చెరువు శిఖం భూములను కొంతమంది దౌర్జన్యంగా కబ్జా చేసి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిఖం భూములను కబ్జా చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకటి, మోహన్, యాదగిరి, కుమార్, అనిల్, పోచయ్య రాములు, ఆగమయ్య, సిద్దయ్య తదితరులు ఉన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు యాద గౌడ్, అశోక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వీరేశం, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-మెదక్

నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్‌ను బుధవారం టీఎన్జీవోల పంచాయత్ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ ఆధ్వర్యంలో సంఘ బాధ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యల అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ కుమార్, నాయకులు నర్సింహులు, ప్రదీప్, వెంకటేష్, మహేందర్, లింగం, సంతోష్ ఉన్నారు.

వికాసిత్ భారత్ సంకల్పయాత్ర



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట, తిప్పనగుల్ల గ్రామాలలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీధర్, మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ముద్ర లోన్లు ఇన్సూరెన్స్ విశ్వకర్మ తదితర రుణాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఏఈఓ శ్రీలత నానో యూరియా గురించి, డ్రోన్స్ స్ప్రేయర్, ఎరువుల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఎంత ఇస్తుందో వివరించారు. కల్వకుంట గ్రామ సర్పంచ్ తమన్నాగారి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి, తిప్పనగుల్ల గ్రామ సర్పంచ్ చంద్రవర్ధిని యాదగిరి, సెక్రటరీ కవిత, ఆరోగ్యశాఖ ఉజ్వల రాణి, గ్యాస్ డీలర్స్ సంతోష్ కుమార్, సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగులు, పాల్గొన్నారు,

ప్రజా పాలనకు మంచి స్పందన

రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఆరు గ్యారంటీ అమలు కోసం గ్రామాలలో చేపడుతున్న గ్రామ సభలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మేజర్ గ్రామ పంచాయతి కాళ్ళకల్‌లో అధికారులు అభయ హస్తం, ఆరు గ్యారెంటీల గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ సభలో మొత్తం 1152 దరఖాస్తులు రాగా ఇతర సమస్యలపై 265 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కాళ్ళకల్‌లో జరిగిన గ్రామ సభకు జెడ్పీ సీఈవో వెంకట్ శైలేష్ హజరయ్యారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలలో ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, పంచాయత్ రాజ్ ఈఈ నర్సింలు, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రావ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, వ్యవసాయ అధికారిని స్రవంతి, ఇరిగేషన్ ఏఈ అనురాధ, మిషన్ భగీరథ ఏఈ దివ్య,, ఏపీఎం పెంటాగౌడ్, ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని బండ పోతుగల్ గ్రామానికి చెందిన బూదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటుంది. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి బూదమ్మకు రూ.2 లక్షల ఎల్ఓసిని బుధవారం ఎఆర్ఆర్ క్యాంప్ కార్యాలయంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భరోసానిస్తుందని నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఎల్ఓసి పొందిన కుటుంబ సభ్యులు ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రూ.2 లక్షల ఆర్థిక సహాయం మరచిపోలేనిదన్నారు. బండపోతుగల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంతూరి మల్లేశం, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాందపురం మల్లేశం, భూదెయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

కేసీఆర్ హామీ మేరకు సిట్టింగ్ ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేసిన మదన్ రెడ్డి

చిప్పల్ తుర్తి ఎంపిటిసి సంధ్యారాణి చత్రూ నాయక్.



నవతెలంగాణ-నర్సాపూర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి పార్టీ అధిష్టానం అవకాశం కల్పించాలని నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్ తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి చత్రు నాయక్ కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు మెదక్ ఎంపీ టికెట్‌ను మోజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కేటాయించకుంటే నర్సాపూర్ నియోజకవర్గంలో టీబీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇచ్చిన మాట ప్రకారం సిట్టింగ్ స్థానాన్ని వదులుకున్న గొప్ప త్యాగమూర్తి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అని ఆమె గుర్తు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతారెడ్డి విజయం కోసం మదన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్‌లో నిర్వహించిన సభలలో మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. నర్సాపూర్ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మెదక్ ఎంపీ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కేటాయించాలని ఆమె కోరారు.

గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్, మూసాపేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల వద్ద నుంచి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయ్, ఆర్ఐ శరణప్ప, సర్పంచ్ అంజిరెడ్డి, కవిత, రమేష్, ఎంపీటీసీ రాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





నవతెలంగాణ-మెదక్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని గీతా జూనియర్ కాలేజీలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పి సుభాష్ చంద్రబోస్, సీఐ సురేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో సైబర్ జాగరూకత దివాస్ సందర్భంగా సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు అనగా ఏమిటి? సైబర్ నేరాల రకాలు, సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా ఫేక్ బ్యాంక్ కాల్ ఫ్రాడ్స్, డెబిట్, క్రెడిట్ కార్డ్స్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్, లోన్ ఆప్, కొరియర్, ఉమెన్ డీపీ, చెంజింగ్ ఫ్రాడ్స్‌ల గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారన్నారు. సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్‌ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయన్నారు. సెల్‌ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారన్నారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చున్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ (1930)కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కళాశాల యాజమాన్యం పోలీస్ అధికారులను శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన గీతా కళాశాలకు చెందిన విద్యార్థిని స్ఫూర్తి తండ్రి నాగేశ్వర్‌ను శాలువాతో సత్కరించి చిరు కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీశ్, గీతా కళాశాల కరెస్పాండెంట్ ప్రసాద్ రావ్, ప్రిన్సిపల్ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ సతీష్ కుమార్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని బాలిక ఉన్నత పాఠశాలలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఫ్లోరెన్స్, ఉపాధ్యాయురాలు లక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు బండ నాగరాజు యాదవ్, దుర్గి శివ, గడ్డం వెంకటేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని కులతత్వం పురుషాధిక్య దొరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసన్నారు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బి సంగమేశ్వర్, తుక్కారం విజయ్ కుమార్, పున్నయ్య, యాదగిరి ఆయా గ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చినందుకు ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ తూప్రాన్ మున్సిపల్ ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం మున్సిపల్ పరిధిలోని పదావార్డు వెంకటాపూర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వచ్చిందన్న సంతోషం తప్ప పేద మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. అధికారులను ప్రజల వద్దకు పంపించి వారి నుంచి దరఖాస్తులను తీసుకుని పరిష్కరించే విధంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు రేషన్ కార్డులు లేక, పెన్షన్లు లేక, ఇండ్లు లేక, సీసీ రోడ్లు, మోరీలు, భూ సమస్యలతో ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు అవస్తలు పడ్డారన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని దాంతో ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించిందన్నారు. అందులో ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ సభల పేరుతో ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకువచ్చి అధికారులను ప్రజల వద్దకు పంపించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని దాంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజాపాలన చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ప్రజలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్‌రెడ్డి, రాజురెడ్డి, మన్నె రాజు, మహెందర్‌రెడ్డి, పోచమ్మ, మంజుల, సత్యనారాయణ, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం ఆరు గ్యారంటీలు అందరికి చేరాలి

ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ -వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసిందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాల ఫారాలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందజేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ నర్సాపూర్ నియోజకవర్గ స్పెషల్ అధికారి శ్రీనివాస్ హాజరై పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు ఏ విధంగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నెల 6 వరకు గడువు ఉందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా అధికారులు అందజేసిన దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ ఆముద భాగ్యలక్ష్మి, తహసీల్దార్ తులసి రామ్, ఎస్సై మధుసూదన్ గౌడ్, ఏఈపిఆర్ జుంకీలాల్ నంబూద్రి గుప్త, దుర్గాగౌడ్ పిఎస్‌సిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్‌తో పాటు పలువురు ఉన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో కానిస్టేబుల్‌కు రజత పతకం

జెడ్పీ చైర్‌పర్సన్ గన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభాకర్

అభినందించిన అదనపు ఎస్పీ మహేందర్



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ గన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పథకం సాధించారు. బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్.మహేందర్ కానిస్టేబుల్ ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి ఎస్.మహేందర్ మాట్లాడుతూ గత నెల 30, 31 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో జిల్లా పోలీస్ ఆర్మ్‌డ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ ప్రభాకర్ 100 మీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరచి రెండవ స్థానం సాధించి రజత పథకాన్ని సొంతం చేసుకున్నారన్నారు. అథ్లెటిక్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో మెదక్ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడం హర్షణీయమన్నారు. నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగం చేస్తూనే, క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం అభినందించదగ్గ విషయమన్నారు. భవిష్యత్ లో క్రీడల్లో మరెన్నో విజయాలు సాధించి జిల్లా, రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీటీసీ మేఘాల సంతోష్



నవతెలంగాణ- కొల్చారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని వరిగుంతం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దరఖాస్తుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాపాలన ద్వారా అర్హులైన ప్రజలు లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారంటీలను సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు కేంద్రాల వద్ద దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంటాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు నింపరాని వారికి అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తు పత్రాలను పూర్తి వివరాలతో నింపి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గఫ్ఫార్, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, సొసైటీ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఏఈవోలు అంబికా, రోజా, నిరోష, ఆశావర్కర్లు రాములమ్మ, చంద్రకళ, అంగన్వాడీ సూపర్ వైజర్ నర్సమ్మ నాయకులు వడ్ల శ్రీనివాస్ రాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన ఇగ్నెట్ పెస్ట్ పోటీలు



నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో గిరిజన గురుకుల పాఠశాలల రీజినల్ స్థాయి ఇగ్నెట్ పెస్ట్ పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఇగ్నెట్ ఫెస్ట్ పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని ఆమె గుర్తు చేశారు. ఈ పోటీలను నర్సాపూర్‌లో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ పోటీలకు రీజనల్ పరిధిలోని మెదక్, నిజాంబాద్, కామారెడ్డిలకు చెందిన గిరిజన గురుకుల పాఠశాలలకు చెందిన 439 మంది బాలికలు, 461మంది బాలురు పాల్గొన్నారు. వీరు 22 రకాల పోటీల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య, అధ్యాపకులు వెంకటయ్య, సుదీంద్ర, కళ్యాణి, శ్రీనివాస్, చార్లెస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీరుపై లారీ డ్రైవర్ల నిరసన



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ప్రమాదం జరిగినపుడు వాహన డ్రైవర్ ఆ ప్రదేశం నుంచి విడిచిపోతే అతనికి 10 ఏళ్ల జైలు, రూ.7 లక్షల జరిమానా విధించేలా నిబంధన తీసుకువచ్చిన కేంద్రం తీరుపై పెద్దశంకరంపేటలో లారీ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం పేట బస్టాండ్ నుంచి ఠాణా వరకు నిరసన ర్యాలీ చేపట్టి నిబంధన ఎత్తివేయాలని కోరారు. ఏడాదికి ఒక డ్రైవర్ లక్ష రూపాయలు కూడా సంపాదించలేని స్థితిలో ఉంటారని, ఇలాంటి కఠిన నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో హుస్సేన్, యాదుల్, ధన్‌రాజ్, మౌలాన, హమీద్, వీరాగౌడ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమే రేవంత్‌రెడ్డి లక్ష్యం



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసు కురావడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి అన్నారు. ప్రజా పాలన భాగంగా గజ్వేల్ మండలం బేజు గామ గ్రామంలో పేదలకు దరఖాస్తు ఫారాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీ లేదని అయన అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా అమలు చేస్తామని ఆయన అన్నారు. పేదలకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలని ప్రజాపాలన తీసుకొచ్చారని ఆయన చెప్పారు. ప్రజా పాలనతోనే ఇంద్రమ్మ రాజ్యం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలో ఇప్పటికే మహిళలకు బస్సు ప్రయాణం కొనసా గుతుందని మిగతా ఐదు గ్యారంటీలను వంద రోజులు అమలు చేస్తామని చెప్పడం గొప్ప విషయం అన్నారు. ఎంపీడీవో మచ్చేందర్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మం బాల్ రెడ్డి లు, ప్రత్యేక అధికారి కౌసల్య దేవి అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్ర మంలో భాగంగా మండలంలోని పాతూరు, దామరకుంట, గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి, పాతూరు గ్రామాల సర్పంచులు అరుణ నర్సింలు, గాయిత్రి బాలనర్సయ్య, గడ్డం ప్రసాద్ యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎస్ఐ శంకర్, వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి, ఏఈ సుధీర్, ఈసీ రాజు, ఏపీఎం కిరణ్, అర్ఐ నర్సింలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నర్సింలు, జగన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, సిద్దేశ్వర్, శైలేష్, రాజశేఖర్ రెడ్డి, మౌన, రేఖా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్,పత్తి నర్సింలు యాదవ్, వనం అంజనేయులు, గుర్రాల నర్సింలు తదితరులున్నారు.

6న జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం లో ఈనెల 6న ఉదయం 9 గంటలకు గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ లో జరిగే జాతీయ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు అండర్ - 14, 16 బాలబాలికలకు, భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే సబ్ జూనియర్ అండర్ -8,10,12,14 బాల బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయని సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి బహుమతులు, మేరిట్ సర్టిఫికెట్స్ అందజేయబడుననీ తెలిపారు. ఆసక్తి గలవారు తహసిల్దార్ ద్వారా జారీ చేయబడిన పుట్టిన ధ్రువ పత్రం , ఎస్ఎస్ సి మెమో ఒరిజినల్, ఒక కాపీ జిరాక్స్ తీసుకొని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యాలయంలో ఈ నెల 5న సాయంత్రం 5 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఎవరి లంచ్ బాక్స్ వారే తీసుకొని రావాలని, పూర్తి వివరాలకు 6304869887, 8465868036, 9704061543లలో సంప్రదించాలని సూచించారు.

ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన

స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వర్గల్

గ్రామీణ ప్రాంత పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై ప్రసంగించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను పేదలకు చేర్చే బాధ్యతను మర్చిపోవద్దని సూచించారు. ప్రతి దరఖాస్తుకు ఖచ్చితంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ జత పరచాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ఎంపీడీఓ స్వర్ణ కుమారి, తహసిల్దార్ హరి కిరణ్, సిఐ జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అమలు చేయనున్న పథకాల కొరకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కేశవాపూర్ సర్పంచ్ బొమ్మగాని రాజేశం అన్నారు. బుధవారం మండలంలోని కేశవాపూర్ లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి ఆరు పథకాలను అమలులో భాగంగా అర్హులైన అందరూ ఈ నెల ఆరు వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవ్ కుమార్ ముత్తినేని రవీందర్రావు మాజీ జెడ్పిటిసి బీలు నాయక్ అనుమానుల రాజిరెడ్డి బెజ్జంకి సారయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- సిద్దిపేట

ప్రతి అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారని పీసీ సీ సభ్యుడు దరిపల్లి చంద్రం, కాం గ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ తెలిపారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలపై ప్రజల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిని హామీ నిలబెట్టుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీపై తెలం గాణ రాష్ట్ర ప్రజలు నమ్ముకున్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గియాసుద్దిన్, నజ్జు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

2024 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదా యంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అదనపు కలెక్టర్ (కలెక్టర్) శ్రీనివాస్ రెడ్డి, గజ్వెల్ ఆర్డీఓ బన్సీలాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా ప్రజలలోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందజేయాలని కలెక్టర్ సూచించారు.

తెలంగాణ వ్యవసాయ అధికారుల సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వైద్యనాథ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం సిద్దిపేటలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మర్కుక్ వ్యవసాయాదికారి టి.నాగేందర్ రెడ్డి హజరైయ్యారు. వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి వ్యవసాయ అధికారులు మరింతగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం పదో న్నతుల పై చర్చించమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, టి.నాగేందర్ రెడ్డి, మోహన్, భోగేశ్వర స్వామి, గీత, రమణ తదితరులున్నారు.

మహిళలకు సావిత్రీబాయి పూలే ఆదర్శం









నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సావిత్రిబాయి పూలే జయంతిని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కాట రాయప్ప మాట్లాడుతూ బాలికల విద్య కోసం పోరాడి భారతదేశంలో విప్లవాన్ని తీసుకువచ్చిన మహిళ పూలే అని గుర్తు చేశారు. ప్రతి ఆడపిల్ల చదవడం, రాయడం, ప్రతి మహిళ తన కాళ్లపై తను నిలబడాలని ఆమె కలలు కన్నారన్నారు. అందుకోసం ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణేలో భారత దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను స్థాపించారన్నారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

సావిత్రీబాయ్‌పూలే జయంతిని టీచర్స్‌డేగా ప్రకటించాలని అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షులు కల్లెపు భాను చందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో చదువుల తల్లి సావిత్రీబాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సమతా యూత్ ఉపాధ్యక్షులు వడ్డే నందు, కల్లేపు నరేష్, పులిగరి శివయ్య చింటు, ప్రవీణ్, నాగరాజు, అంజి, చిన్నారులు ఉన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3 న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్టా రాజు అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాయపోల్ జర్నలిస్టులు మన్నే గణేష్,కనక స్వామి,కొంగరి శ్రీనివాస్,రాంసాగర్ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర నాయకులు పరశురాములు,దళిత బహుజన సంఘాల నాయకులు నవీన్, నాగరాజు, సాయికుమార్, భాను ప్రసాద్, నిఖిల్, రవి,సత్యనారాయణ గౌడ్, కనకయ్య, లింగం, లక్ష్మయ్య, వేణు, వంశీ, యాదయ్య, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

అక్షరం అనే ఆయుధంతో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవానికి పునాది వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేనేనని ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలని యాదగిరి ,కో కన్వీనర్ కనకరాజులతో కలిసి వారు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే,మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాల వేశారు. మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వంటిటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య,చిన్ని కృష్ణ,సారథి ఫౌండేషన్ చైర్మన్ శేఖర్ గుప్తా, ఉపాధ్యాయులు నర్సింలు, స్వాతి, యువజన సంఘాల నాయకులు కనకయ్య, భాస్కర్, అనిల్, రాజు, బాలకృష్ణ, రాంబాబు, బాబు, పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్ ,ముం శీకృష్ణ లు మాట్లాడుతూ భారతదేశ తొలి పంతులమ్మ అని, స్త్రీ, పురుష లింగ వివక్షతను వ్యతిరేకించి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి పాటుపడిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. నాయ కులు డబ్బేట ఆనంద్, ప్రవీణ్, శివ, నాగార్జున పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

కులమత భేదాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలేనని బీఎస్పీ,స్వేరోస్, ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు.బుధవారం మండలంలోని అయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు,ప్రజా సంఘాల అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జ్యోతీరావ్ పూలే దంపతుల విగ్రహాల వద్ద బీఎస్పీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్,స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్,జిల్లా నాయకుడు ఉప్పులేటి బాబు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు హిమబింధు,కళాశాల సిబ్బంది,విద్యార్థులు జ్యోతీరావ్ పూలే,సావిత్రి బాయి పూలే విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల మహిళ సిబ్బందిని స్వేరోస్ నాయకులు శాలువ కప్పి ఘనంగ సన్మానించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, బాలిక విద్యకు బాటలు వేసిన సావిత్రీబాయి పూలేను బాలికలందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శ దంపతుల సేవలను కొనియాడారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత రెడ్డి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, చిత్తారి పద్మ వల్లపు రాజు ,మండల నోడల్ అధికారిణి బండారి మనీలా, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటయ్య ,పూర్వ విద్యార్థులు ,నాయకులు మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్, మేకల వీరన్న యాదవ్, బత్తుల చంద్రమౌళి,ఎండీ హసన్, గడిపె మల్లేశ్, గాదెపాక రవీందర్, వార్డెన్ వెంకటయ్య, గౌరిశెట్టి రాజు, బూట్ల రాజమల్లయ్య, కోశాధికారి పెరుమాండ్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చిత్తారి శ్రీనివాస్,గుండోజు రాజేంద్ర ప్రసాద్, వెల్దండి శ్రీనివాస్,శామకూర తిరుపతి రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి ,వీరారెడ్డి, పంజా రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా, మహిళా అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మి అనిత , శిరీష, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.









చలి.. గజగజ

- నడక, వాహనదారులకు తప్పని తిప్పలు
- 9 నుంచి 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత
- మందగించిన వ్యాపారాలు
- జాగ్రత్తగా ఉండాలని వైద్యుల హెచ్చరిక





నవతెలంగాణ-గజ్వేల్

చలి వణికిస్తోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఇంటాబయట తిరగగానికి ఇబ్బందులు పడుతున్నారు. వేకువ జామున పొగమంచు తోడు కావడంతో చిరు వ్యాపారులు, వాహనవారులు అవస్థలు పడుతున్నారు. సిద్దిపేట జిల్లాలో గడిచిన వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతూనే ఉన్నాయి. ప్రతిరోజు 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర మండలాల్లో ఉదయం 9 గంటల వరకు కూడా సూర్య రశ్మి బయటకు రావడం లేదు. పొగ మంచు కారణంగా వాహనదారులకు దారి కనిపించక ఇబ్బందులు పడ్డారు. పొగమంచు చలితో జిల్లాలో ప్రజలు ఇబ్బందులు, చిరు వ్యాపారులు, నడకదారులు, చలి తీవ్రతకు మరింత ఉష్ణోగ్రతలు పడిపోతాయని సంబంధిత శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గజ్వేల్, సిద్దిపేట, చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్ పాత తాలూక పరిధిలోని పల్లెల్లో పట్టణాల్లో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పరిపోతున్నాయి. ఉదయం 10 గంటల వరకు ఇళ్లలోనే గడుపుతున్నారు. చలికి భయవ డుతున్నారు. వృద్దులు పూర్తిగా ఇండ్లలోనే ఉంటున్నారు. చలి పెరగడంతో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు గజ్వేల్, ప్రజ్ఞాపూర్, మున్సిపల్ కేంద్రాల్లో అమ్మకాలు పెరిగాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల వెలవెలబోతున్నాయి. కూరగాయలు, పాల వ్యాపారులు ఉదయం చలి తీవ్రతలోనే ఇబ్బందులు పడుతూ వ్యాపారాలు చేస్తున్నారు. ఉదయం వేళల్లో రోజూ పొగమంచుకు ఇబ్బంది పడుతున్నారు.

జర భద్రం

చరి తీవ్రత నేపథ్యంలో ఆరోగ్యంపై జాగ్రతగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు కొవిడ్ కొత్త వేరియంట్ కేసులు కూడా మొదలైన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు భరించాలని సూచిస్తున్నారు. ఆస్తమా, ఇతర శ్వాసకోస సమస్యలున్నవారు అవస్థలు పడుతు న్నారు. చలి తీవ్రంగా ఉండటంతో వ్యాపారులు వణికిపోతున్నారు. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తు న్నారు. గుండె జబ్బులు ఉన్నవారు. గుండె ఆపరేషన్ వేయిం చుకున్నవారు, నడకదారులు, వాకింగ్ చేయవద్దని వైద్యులు చెప్తున్నారు. చలిలో ఎక్కువగా తిరగడంతో రక్తనాళాలు సంకో వించి గుండెకు సంబంధించిన సమస్యలు వస్తాయని, బీపీ, షుగర్ ఉన్నవారు కూడా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేస్తున్నారు. చర్మ వ్యాధులు, ఇతర సమస్యలకు సంబంధించి ఉన్నవారు జాగ్రత్త ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మన చుట్టుపక్కల ఉన్న వాతా వరణం వస్తువులు, తినే ఆహారంలో పడని పదార్థాలు కారణమవుతాయి. వంశ పారంపర్యంగా కూడా వస్తుంది. మానసిక ఒత్తిడి ఆందోళన, అదుర్తి, అశాంతి. అలసట, దిగులు తన వారికి దూరంగా ఉండటం అతిగా భయపడడం ఇవన్నీ కూడా కారణాలయ అవకాశాలు ఉన్నాయి.

లక్షణాలు

ఉబ్బసం ఆస్తమా ఉన్న వ్యక్తికీ శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది కష్టంగా ఉంటుంది. వణికిస్తున్న చలిలో శ్వాసకు సంబందించిన వ్యాధులతో బాధపడే వారు భాగ్రత్తగా ఉండే కాలిమిది శ్వాస పీల్చుకోవడం కష్టమువుతుంది. దగ్గు మొదలైతే రెట్టింపు ఆయాసం అవుతుంది. అస్తమా ఉన్నవారు మృత్యువాత పడుతున్నారు. ఊపిరితి త్తులోకి చేరిన గాలి బయటకు రావటానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆ శ్వాస సరిగా అందగా రోగి విపరీతమైన బాధకు గురవుతాడు. బలవంతంగా గాలి పీల్చడంతో గొంతులో పిల్లికూతలు వంటి శబ్దాలు వస్తాయి. శ్వాసరాక పోవడానికి ఉబ్బసం, దమ్ముగా కూడా పిలుస్తారు. కొన్ని రకాల పదార్థాలు పరిస్థితులు పడకపోవడం అలర్జీ రావడం మానసిక ఒత్తిడి కూడా హస్తమాకు కారణం అవుతాయి. బసం వ్యాధికి మందులు బిల్లల రూపంలో నాలుక కింద ఉంచి కరిగించుకునే ప్రయత్నం చేయాలి. చలి మంచు త్రీవత రోజురోజుకు పెరుగుతున్నట్టు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. విశ్రాంతి గా పండుకోవాలి, ధైర్యంగా ఉండాలి ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు పాటించాలని పలువురు సూచించుచున్నారు.

పేదలకు న్యాయం చేయాలి

- రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ -గజ్వేల్

ప్రజాపాలనతో పేదలకు న్యాయం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలన భాగంగా పేదలకు పలు దరఖాస్తు ఫారాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటున్న ప్రజల విజ్ఞప్తి మేరకు పేదలకు న్యాయం జరగాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు అజ్గర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం ఉంటుందన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

మర్యాదపూర్వకంగా రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసినట్లు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, పేద విద్యార్థుల కోసం తనవంతుగా నోట్ పుస్తకాలను అందించినట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి , జిల్లా సహాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, మహిళా ఉద్యోగులు వినయ్ కుమార్, సుజాత, కలెక్టర్ టిఎన్జిఎస్ అధ్యక్షులు నరేష్, కార్యదర్శి నగేష్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు శశిధర్, గజ్వేల్ యూనిట్ అధ్యక్షులు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు, కలెక్టర్ ఉద్యోగస్తులు, సిద్దిపేట ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వార్తకు స్పందన

పంచాయతీ కార్యాలయంలో మాజీ సీఎం ఫొటో తొలగింపు



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం మారిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ ఫొటో మారలేదు అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక బుధవారం వార్త ప్రచురించింది. అధికారులు స్పందించి మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫొటోను తొలగించారు.



ప్రభుత్వం మారినా..మాజీ సీఎం ఫొటో మారలేదు

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 04 జనవరి 2024 | www.navatelangana.com

మంత్రి ప్రభాకర్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉన్న మూలమలుపు చాలా ప్రమాదకరంగా ఉందని, పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయని అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి అన్నారు. ఈ సమస్య విషయమై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వివరించగా వెంటనే స్పందించిన మంత్రి, సంబంధిత అధికారులను ఆదేశించడంతో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాదాలను అరికట్టారని తెలియజేశారు. సమస్య క్లియర్ చేసిన మంత్రికి అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరెంటోతు రవీందర్, నిజాముద్దీన్, ఎలసాని వెంకటయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాల అమలు కోసం ప్రజాపాలన



నవతెలంగాణ-నంగునూరు

వాగ్దానాల అమలు కోసం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. బుధవారం నంగునూరు మండలం నాగరాజు పల్లి, అప్పలాయచెరువు, పాలమాకుల, మగ్దుం పూర్ గ్రామాల్లో ప్రజాపాలనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, నాగరాజు పల్లి మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాగుల కనకయ్య,నాయకులు జంగిటి శ్రీనివాస్,జాప తిరుపతి, జైన శ్రీనివాస్,రాములు, దేవులపల్లి ప్రసాద్, చింటూ, శ్రీకాంత్,హరీష్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవనజ్యోతి సావిత్రీబాయి పూలే















నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, ప్రధానంగా మహిళా సాధికారత కోసం విశేష కృషిచేసి మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని జిల్లా అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళల విద్య కై, మహిళల సాధికారత కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని వారికోసం తొలి పాఠశాలను ప్రారంభించిన అభ్యుదయవాది అని అన్నారు. అనంతరం క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మాట్లాడుతూ మహిళల చదువు గురించి ఆలోచించే పరిస్థితులు లేని కాలంలోనే ఆమె మహిళా విద్య కోసం పాటుపడి, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తికెక్కారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళీధర్ , రాష్ట్ర బాధ్యులు శ్రీనాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శశికుమార్, గడిల శ్రీకాంత్ , జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, లింగమూర్తి, వివిధ మండలాల అధ్యక్షులు దేవదాసు , బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, రమేష్, సీతారాంలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సావిత్రిబాయి పూలే గుర్తింపుగా వచ్చే సంవత్సరం జనవరి మూడవ తేదీని సెలవు దినంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల శంకర్, జైపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, బీఎస్పీ జిల్లా నాయకులు దేగల మల్లేశం, బోయిని రాజు, శరత్, బత్తుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయగిరి బిక్షపతి , వైస్ ప్రిన్సిపల్ జెవి రాజిరెడ్డి, కోమల, వెంకటేశ్వర్లు, పద్మ, రాజ్యలక్ష్మి, జోష్ణ, సుమలత శ్రీనివాస్, రమేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, త్యాగశీలి సావిత్రిబాయి పూలే జయంతిని దూల్మిట్ట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. సావిత్రీబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు లింగం, రచ్చ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గద్దల మహేందర్, వార్డు మెంబర్లు ఇస్కిల లింగం, తుమ్మ గోపి,అల్లెపు పరశురాములు, తాళ్ళపల్లి కనకయ్య, తూషలపురం రాజు,నాచవాని గణేష్, నచగొని చందు, బాల్నే రవి, సుద్దాల వినయ్, కొంగరి నారాయణ, నాచగోని రవికుమార్, గోట్టే రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్

అగ్రకుల దురహంకార పురుషాధిక్యత వ్యవస్థ నుండి మహిళలకు విముక్తి కోసం నిరంతరం కృషి చేసిన మాతృమూర్తి, స్త్రీలను వంటింటికే పరిమితం చేసిన శాసనాలను చీల్చి చెండాడి దేశంలోని సమస్త మహిళాలోకానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, హక్కుల కోసం ఎన్నో త్యాగాలు చేసి నిరంతరం పోరాటం చేసిన మహనీయురాలు, నేటి మహిళా జీవితాల్లో వెలుగులు నింపిన క్రాంతి జ్యోతి సావిత్రీబాయి పూలే అని ఇందుప్రియాల్ సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -దుబ్బాక

ఒకే వర్గానికి పరిమితమైన విద్యను అందరి దరికి చేర్చిన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని, ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. బుధవారం సావిత్రిభాయి పూలే 193 వ జయంతి సందర్భంగా దుబ్బాక మండల పరిధిలోని ఆకారం,బొప్పాపూర్ గ్రామాల్లో సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లం, చరణ్, నితిన్, సంజీవ్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్ర మైన నంగునూరులో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నేతలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని భారతదేశ ఉపాధ్యాయ దినోత్సవ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆరెపల్లి కనకయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కందికట్ల రాజు,చెలికాని యాదగిరి, రాగుల కనకయ్య, దేవులపల్లి చింటూ, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి శంకర్, ప్రసాద్, జంగిటి శ్రీనివాస్, మల్లయ్య చంద్రం, యాదగిరి గౌడ్, బాలయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తగా, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చిరస్థాయిగా భారత దేశ సమాజంలో నిలిచిపోయారని చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. సర్వేశ్వర్ రెడ్డి కొనియాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో ఆమె సతీమణి సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలకు ఓర్చి మహిళా విద్యా వికాసం కోసం కృషి చేశారని తెలిపారు. వితంతువుల కొరకు ఆశ్రమాలను నడిపారని అన్నారు. మహిళా పాఠశాలలు ఏర్పాటు చేశారని, స్త్రీల అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ అధ్యాపకులు ఏ. వెంకటేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డి. మధు ,ఎల్. పరశురాములు, కె విద్యాసాగర్, కే. శ్రీధర్, జి. రవి, కవిత, స్వప్న, ఎం. శ్యాంసుందర్, బి. చంద్రమోహన్, అనూష, సంపత్ కుమార్, రేవతి, కళాశాల సిబ్బంది కే. స్వప్న ,ఏ. భవాని ప్రసాద్, బీర్యాని మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్‌కు సావిత్రీబాయి పూలే అవార్డు



నవతెలంగాణ-నంగునూరు

సావిత్రీబాయి పూలే ఫౌండేషన్, ఎంబీసీ, డీఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో నంగునూరు చెందిన దేవులపల్లి రమేశ్ సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని దేవులపల్లి రమేశ్‌ను సావిత్రీబాయి పూలే అంతర్జాతీయ (ఐకాన్) అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం రవీంద్ర భారతిలో అధ్యక్షులు గోపి, పరవేశ్వరి, అరుణ రాణి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ , డాక్టర్లు లాయర్లు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని చీలాపూర్, చీలాపూర్‌పల్లి, రేగులపల్లి గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీడీఓ దమ్మని రాము, తహసీల్దార్ శ్యామ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచులు రావుల మొండయ్య, ఎర్రవెల్లి మమత,జెల్లా ఐలయ్య,ఉప సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీఓ విష్ణు వర్ధన్, ఎంఈఓ పావని,ఆర్ఐ సుహాసిని,పంచాయతీ సెక్రెటరీ జీవన్ రెడ్డి, శ్రీనివాస్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

ఏ పని చేయకుండా స్నేహితులతో ఖాళీగా తిరుగుతున్నాడని, ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో చోటు చేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన ఎల్లోల్ల వినయ్(16) కుటుంబం చాకలి వృత్తితో పాటు వ్యవసాయం, కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వినయ్ నిత్యం ఎలాంటి పని చేయకుండా గ్రామంలో స్నేహితులతో జులాయిగా తిరుగుతున్నాడు. ఖాళీగా తిరికితే కాలం వృథా అవుతుంది తప్ప ఏమీ రాదు. ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించారు. అది మనసులో పెట్టుకున్న వినయ్ జీవితంపై విరక్తి చెంది ఈ నెల 29న గ్రామ సమీపంలోని పాఠశాల వద్ద పురుగుల మందు సేవించాడు. విషయాన్ని తన మొబైల్ స్టేటస్ పెట్టుకున్నాడు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల దగ్గరికి చేరుకొని చికిత్స నిమిత్తం హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం వినయ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎల్లోల్ల చంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు.

ప్రజాపాలనలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలో గురువారం నిర్వహించనున్న ప్రజాపాలనలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్ తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడం కోసం ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఆరు గ్యారెంటీ అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరించడం కాంగ్రెస్ ప్రభుత్వం దార్శనికతకు నిదర్శనమన్నారు. అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలనలో భాగంగా ఐదోరోజు బుధవారం నంగునూరు మండలంలోని నాగరాజు పల్లి, అప్పలాయచెరు, పాలమాకుల, మగ్దుంపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధ్యక్షత వహించారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై మాట్లాడారు. నాగరాజు పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి హాజరై దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో నంగునూరు మండల స్పెషలాఫీసర్ కె.రాంగోపాల్ రెడ్డి ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అనిల్ కుమార్ , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

గ్యారంటీ పథకాలు సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుడికందుల గ్రామంలో సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 5 గ్యారంటీ పథకాల కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవా లని కోరారు. గ్రామంలో అందుబా టులో లేని వారు దరఖాస్తు చేసుకునేందుకు 6 వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీడీవో శ్రీధర్,ఎంపీఓ చందన,ఏపీఎం మగ్దుం అలీ, విద్యుత్ ఏఈ శ్రీనివాస్,ఏఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే సబ్బండవర్గాల సంక్షేమం



నవ తెలంగాణ -రాయపోల్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే సబ్బండవర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించేందుకు గ్రామ సభలు నిర్వహించి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని టెంకంపేట గ్రామంలో అభయాస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి దరఖాస్తులు స్వీకరించడానికి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శి, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని పందిళ్ళ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. బుధవారం పందిళ్ళ గ్రామపంచాయతీ ఆవరణంలో రెండో రోజు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తులను రెండో వార్డ్ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ సమక్షంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రమాదేవి మాట్లాడుతూ రెండవ వార్డులోని ప్రజలందరూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఆరు గ్యారంటీలు దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. బుధవారం అక్కన్నపేట మండలంలోని బోడిగపల్లి, గోవర్ధనగిరి, కేశవపూర్, మంచినీళ్ళ బండ గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు పరిచేందుకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని, తొమ్మిది సంవత్సరాల కాలంలో బీఆర్ ఎస్ కనీసం ఒక్క రేషన్ కార్డ్ కూడా మంజూరి చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, గోవర్ధనగిరి ఎంపిటిసి గొర్ల లత శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దామోదర్, నాయకులు మహేందర్ రెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-బెజ్జంకి

గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి ఎత్తు 5.5 అడుగులు, గోధుమ రంగు ప్యాంట్, నీలం రంగు చొక్కా ధరించి ఉన్నాడని ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. మృతదేహన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్టు వెల్లడించారు.

మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- హుస్నాబాద్ ఏసిపి సతీష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో గంజాయి, కొక్కెన్, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు. పెండింగ్ కేసులు, ముత్తు పదార్థాలపై బుధవారం హుస్నాబాద్ సర్కిల్ పోలీస్ అధికారులతో హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో గంజాయిని సమూలంగా అరికట్టాలని గంజాయి రహిత జిల్లాగా పోలీస్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి విక్రయించే ప్రదేశాలపై తాగే వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్, కరీంనగర్, జిల్లాల బాడర్ ఉన్నందున తరచుగా వాహనాలు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గంజాయ్ తాగిన వ్యక్తులపై మరియు కేసులు నమోదైన నిందితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో పోలీస్ కమిషనర్ విధించిన టార్గెట్‌ను అందరూ రీచ్ కావాలన్నారు. మాస్కులు లేకుండా బయట తిరిగే వ్యక్తులపై ఈ పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. నేరాల నివారణ గురించి తరచుగా బస్టాండ్ లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించాలని, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. ప్రతి కేసులోనూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అధికారులకు సూచించారు. మహిళల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్ 100 కాల్ ఎప్పుడు వచ్చినా రాత్రి పగలు అనే సమయం చూడకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి మర్యాద పూర్వకంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలోహుస్నాబాద్ సీఐ కిరణ్, సర్కిల్ ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ దౌల్తాబాద్

ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్యామలకుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఇందుప్రియల్, షేర్‌పల్లి, బందారం, ముబారస్‌పూర్, చెట్ల నర్సంపల్లి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అన్నా రెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, ఉప సర్పంచ్ కడారి మల్లేశం, వార్డు మెంబర్లు, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఏపీఓ రాజు, ఏఎస్ఐ సాయిలు, సెక్రటరీ రాజేష్, అంగన్వాడీ టీచర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీలో యువతకు ఉద్యోగాలు కల్పించాలి

ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తితో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశం



నవ తెలంగాణ కంది

మండల కేంద్రమైన కంది ఐఐటీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. బుధవారం ఐఐటీహైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తితో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశమయ్యారు. ఉద్యోగ అవకాశాలపై చర్చించారు. నిరుద్యోగులకు అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించాలన్నారు. అందుకు ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి సానుకూలంగా స్పందించారు. సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి ఉన్నారు.

రైలును ఢీకొని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ దౌల్తాబాద్

రైలును ఢీకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామాయంపేట మండలంలో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన పిట్ల భూపాల్(25) మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని అక్కన్నపేట రైల్వేస్టేషన్లో రైలును ఢీకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం రాత్రి కోనయపల్లిలో అంత్యక్రియలు నిర్వహించినట్లు సర్పంచ్ కొత్త సురేందర్ రెడ్డి తెలిపారు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



నవతెలంగాణ - గుమ్మడిదల

హిందూ సమాజం గర్వించదగిన ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం శుభసూచికమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మండల ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్‌గౌడ్, ఉప సర్పంచ్ డాకూరి మొగులయ్య పాలకవర్గం సభ్యులు ఆకుల సత్యనారాయణ కాల కంటి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్ రెడ్డి నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి , మద్దుల బాల్ రెడ్డి కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి రైతు సంఘం అధ్యక్షులు పోచ్చుగారి మోహన్ రెడ్డి శ్రవణ్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు అభిశెట్టి రాజశేఖర్ సుంచు రేణుక స్వామి తుపాకుల రాజు మేడిపల్లి మురళి సంఘం శేఖర్ గౌడ్ కొత్తపల్లి మల్లేష్ గౌడ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నబోయిన వేణు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జిల్లాను పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి శంకర్, డీసీఈబీ సెక్రటరీ లింబాజీ, సీఎంఓ వెంకటేశం, సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మొగులయ్య, జిల్లా కార్యదర్శి బస్వాపూర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి సేవలు చిరస్మరణీయం

నవ తెలంగాణ జిన్నారం

క్రాంతి జ్యోతి మహాత్మా సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయమని జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్, దళితరత్న తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి కాసాల అంబదాసు అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంతో పాటు మాదారం గ్రామాల్లో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలను ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ ప్రతినిధులు, స్థానిక నేతలు నిర్వహించారు. జిన్నారం మండల తహశీల్దార్ రవికుమార్, ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, సర్పంచ్: శ్రీమతి సరిత సురేందర్ గౌడ్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి దళితరత్న కాసాల అంబదాస్, ఏర్పుల శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్



శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జి. గణేష్, పటాన్ చెర్వు అసెంబ్లీ జేఏసీ కన్వీనర్ సాయమొల విజయ్ గౌడ్, వార్డు సభ్యులు: టి.భగవాన్ సింగ్, పి.భాస్కర్ యాదవ్, టి. రాజేందర్ సింగ్. కుమ్మరి కుమార్ బి.కుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ జోగిపేట

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్లకు వచ్చే వాట్సాప్ లింకులను ఓపెన్ చేయరాదని ఆయన సూచించారు. ఎవరైనా కాల్ చేసిన ఫోన్కు వచ్చే ఓటిపిలను చెప్పవద్దని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆన్లైన్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దని, ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 నంబర్కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలను వేధింపులకు గురి చేయవద్దని, ర్యాగింగ్ కు పాల్పడకూడదని ఆయన తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే 100 నంబర్కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 మొగులయ్య, పాఠశాల



హెచ్ఎం నరేష్ కుమార్, అధ్యాపకులు ఎస్. నరోత్తం కుమార్, మంజ నాయక్, త్రినాధరావు, మౌలానా, విజయ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-కోహెడ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రజా పాలన దరఖాస్తులను ప్రభుత్వం తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. మండలంలోని పర్వేద, వెంకటేశ్వరపల్లిలో ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దెవేందర్, తహాశీల్దార్ సురేఖ, బందెల బాలకిషన్, శెట్టి సుధాకర్, బీనవేణి రాకేష్, సనత్‌రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, వేల్పుల వెంకటస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు చాడ మల్లారెడ్డి, కంకనాల నర్సింహారెడ్డి, బోయిని జయరాజ్, మాజీసర్పంచి ఆంజనేయులు, జాప రాజిరెడ్డి, నంగునూరి శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, చాడ రాజిరెడ్డి, శనిగరం తిరుపతి, అన్నాడి రాజేందర్‌రెడ్డి, తూటి రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, నవీన్‌రెడ్డి, కానిస్టేబుల్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మందులు అమ్మితే చర్యలు



నవతెలంగాణ కొండపాక

కల్తీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. కుకునూరు పల్లి లోని పలు ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపులను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. రైతులకు సరైన సేవలు అందిస్తూ వారు తీసుకున్న వాటికి రసీదులు అంది ఇవ్వాలని తెలిపారు. ప్రతి దానికి బిల్ ఉండాలని తెలిపారు. షాప్ లో కంపెనీలు వస్తువుల వివరాలతో పంపించే డాక్యుమెంట్స్ కచ్చితంగా ఉంచాలన్నారు. ప్రతి రికార్డును నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని ఉన్నారు.

క్వారీలపై పోలీసుల దాడులు

నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు స్వాధీనం

ముగ్గురి అరెస్టు - పరారీలో మరో నలుగురు

నవతెలంగాణ - పటాన్ చెరు

కంకర క్వారీలో గుట్టలను పేల్చేందుకు వినియోగించే జెలిటన్ స్టిక్స్ అక్రమంగా నిల్వ ఉంచిన క్వారీపై బుధవారం పోలీసులు దాడి చేశారు. పోలీసుల వివరాల మేరకు పటాన్ చెరు మండలం లక్డారం లోని క్రషర్ల వద్ద గుట్టలు పేల్చడానికి వినియోగించే పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వవుంచిన వెన్ సాయి మెటల్స్, పిఎమ్ ఆర్ క్వారీ ల పై పోలీసులు దాడి చేశారు. అక్రమంగా నిలువ ఉంచిన 800 జీలటన్ స్టిక్స్, 35 డిటోనేటర్లు,180 ఐడియన్ బూస్టర్ లు,1375 ఎలెక్ట్రిక్ డిటోనేటర్లు, 375 డిటానేటరింగ్. తదితర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. క్రషర్ ఇన్చార్జి రాధాకృష్ణ బ్లాస్టర్ లింగస్వామి సుప్రవైజర్ సుబ్బారెడ్డి లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిర్వాహకులైన ఉమాదేవి, ప్రీతం రావు రమేష్ ఆదర్శ రెడ్డిలు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా పాలన కార్యక్రమాలకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని గౌతాపూర్, మేడికుందలో బుధవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమాలకు అపూర్వ స్పందన వచ్చింది. ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి.. ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మేడికుందలో ఇన్చార్జ్ ఎంపీడీవో అశోక్, సర్పంచులు మహమ్మద్ ఖయ్యూం, రాధాబాయ్, కాంగ్రెస్ నాయకులు ఖర్చురావు, సురేష్, ఇస్మాయిల్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ 6 గ్యారంటీ స్కీములు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్టు కౌన్సిలర్లు నర్సింలు, మాజీత్, సంధ్యారాణి రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ సెట్ కార్, శంకర్ సెట్, వివేకానంద, హనుమాన్లు, సద్దాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.